# నగ్నమైన జాబు

"ఎక్స్‌క్యూజ్‌మీ..." వరండా మెట్ల మీద పచార్లు చేస్తు క్లాస్ పుస్తకం చదువు కుంటున్న నీరజ ఉలిక్కిపడి ఇటు తిరిగింది.

"నమస్తే... నా పేరు పియన్నార్ మణి– మీ ఇల్లు ఖాళీగా వుందంటేనూ..."

"నమస్తే– మీరు రచయిత మణిగారు కదూ..." నీరజ ఆశ్చర్యంగా ప్రశ్నించింది. ఒక మెట్టు క్రిందకు దిగి.

"గుర్తు పట్టినందుకు థ్యాంక్స్..." హాయిగా ఫీలయ్యాడు మణి.

"మీ ఫోటో "కోకిల" పత్రికలో చూశాను– సారీ. నిలబడే వుంచాను. రండి..." అంటూ లోపలికి ఆహ్వానించింది నీరజ.

పనిమనిషి రెండు కాఫీ తెచ్చింది.

ఇద్దరూ తాగుతున్నంతలో నీరజ తల్లి వచ్చింది.

"నమస్తే అండీ..." అన్నాడు మణి.

"నమస్తే బాబు– నీరజ చెప్పింది– ఇల్లు ఇవ్వటానికి మాకేం అభ్యంతరం లేదు గానీ... మీరు మీ అమ్మగారెవరన్నా..." అంటూ ఆగారావిడ.

"ఉన్నారండి. వాళ్లు ఊటుకూరులో వుంటారు.

నేనైనా ఈ హైదరాబాద్‌కి రావటానికి కారణం నాలుగైదు వీక్లీలకి సీరియల్స్ వప్పుకున్నాను. ఇద్దరు పబ్లిషర్స్‌కి నవలలు కమిట్ అయ్యాను. అందుకని కొద్ది రోజులు ఇక్కడే వుండి ఆ రచనల పని పూర్తి చేద్దామని..."

"ఏంటి మమ్మీ నువ్వు– అతను పెద్ద రచయిత– సంఘానికి సందేశం ఇచ్చే వారేగానీ– మరొకరిచేత చెప్పించుకునేవారు కారు– నీ సందేహాలన్నీ సాగర్‌లోని బుద్ధ భగవానుడి దగ్గర వదిలిరా– సార్– మీకెందుకు మీరు మంచిరోజు చూసుకుని రండీ..." అంటూ నీరజ అద్దె సంగతి, మిగతా విషయాలు స్పష్టంగా చెప్పింది.

మణి ఇద్దరి దగ్గరా సెలవు తీసుకుని అడ్వాన్సిచ్చి తనకు మీలాంటి మంచి వాళ్ల దగ్గర ఇల్లు దొరకటం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పివెళ్లిపోయాడు.

ఆ రోజు శుక్రవారం– మణి, నీరజ వాళ్లింట్లో చేరాడు– రెండు సూట్‌కేస్‌లు, ఒక చిన్న స్టవ్వు– టేబుల్, కుర్చీ, ఒక చాప, దిండు, ఒక టేబుల్‌లైటుతో వచ్చాడు.

ముందుగా మణి చెప్పివుండటంతో, పాలు పోయించి పెట్టిన గిన్నె మణికి అందించింది నీరజ–

మణి కాస్త నిరాశ చెందాడు.

"మీకెందుకు సార్ ఈ శ్రమంతా– మా ఇంట్లో పేయింగ్ గెస్ట్‌గా వుండకూడదూ– అనో– కాఫీ, టిఫిన్, భోజనం నేను పంపిస్తాను అనో మేము మీ అభిమానులం– పరాయి వాళ్ళమా అనో..." ఏదేదో అంటుందని వూహించిన మణికి ఇలాంటిదేం జరక్కపోగా– పాలగిన్నె చేతిలో పెట్టిన నీరజ వైపు ఖాళీగా చూశాడు.

"స్టవ్‌లో కిరోసిన్ ఉందా సార్– మా వద్ద ఖాళీ డబ్బా వుంది– వీధి చివర పోస్తారు..." " అంటూ మణి సమాధానం కోసం ఆగింది నీరజ.

"ఇవ్వండి..." అన్నాడు మణి– అప్పటికే మతి చలించి వుండటంతో తను వూహించిన వాటికి విరుద్ధంగా జరుగుతుండటంతో అప్‌సెట్ అయ్యాడు.

ఒక వారం గడిచింది.

ఈ వారం రోజులు మణి వాతావరణానికి అడ్జస్ట్ కావటానికి ప్రయత్నించాడు– నీరజతో పరిచయం పెంచుకోవటానిక ఆరాటపడ్డాడు. కానీ, నీరజ తన పనేమిటో తనేమిటో అన్నట్లుండేది.

ఆరోజు తన రచనా వ్యాసంగానికి శ్రీకారం చుట్టాడు మణి– "అధరాల పరదాలు" అన్న సీరియల్ బిగిన్ చేశాడు. అంతకు ముందు అనుకున్న సబ్జెక్ట్ అయినా ముందు కాస్త మార్చాడు. ముఖ్యంగా బిగినింగ్ నీరజని దృష్టిలో పెట్టుకుని వర్ణించటం మొదలు పెట్టాడు. అపాదమస్తకం వర్ణించాక– మరొక్కసారి నీరజను నగ్నంగా వూహించుకుని పెన్‌కు క్యాప్ పెట్టి– తియ్యని ఆలోచనలకు స్పందిస్తూ కుర్చీ వెనక్కువాలాడు.

నీరజతో కాలక్షేపం చెయ్యాలి. తనున్న కొద్దిరోజులూ ఎంజాయ్ చెయ్యాలి. తర్వాత నిమ్మళంగా తను ఊటుకూరు వెళ్లి పోవచ్చు. బెట్టు చేస్తుంది కాబోలు– ఆ– అదెంతసేపు–

రచయితా– మజాకానా–

మణి గర్వంగా కాలరెగరేసి ఏదో గుర్తొచ్చిన వాడిలా నీరజ వాళ్లింట్లోకెళ్లి– "ఆంటీ! ఇదిగోండి ప్రసాదం– శనివారం కదా– వెంకటేశ్వరస్వామికి టెంకాయ్ కొట్టాను..." అంటూ కొబ్బరిచిప్ప, పూలు ఆమెకిచ్చి– "సాయంత్రం నీరజ వస్తే కాస్త డిస్కషన్ వుంది రమ్మని చెపుతారూ... చదువుకుంటున్న స్త్రీ మనోభావాలు ఎలా వుంటాయో కాస్త క్లియర్‌గా ఇమ్మర్స్ అయి రాయాలనుకుంటున్నాను– నాకేమో బొత్తిగా ఆడవాళ్ల గురించి తెలీదు– పైగా పరిచయంలేదు..." అంటూ మణి అనటంతో– "అలాగే బాబూ! పంపిస్తాను" అంది ఆమె.

కాలేజీలో షటిల్ ఆడి వచ్చేసరికి చిరాగ్గా వుండటంతో తలారా స్నానం చేసింది నీరజ– "మణి పిలిచారమ్మా!" అని తల్లి చెప్పటంతో అటుగా వెళ్లింది.

కిటికీలో నుండి నీరజ రాక స్పష్టంగా కనిపిస్తోంది మణికి– "ఆహా– అందమంటే ఇది కదా– ఎలాగైనా హైదరాబాద్‌లో పని పూర్తయ్యేలోగా ఈ పని కూడా అయిపోవాలి..." మరోసారి కొత్తగా చూస్తున్నట్లు నీరజ వంక చూడసాగాడు మణి– తెల్లటి తెలుపు– వెంట్రుకల్ని గాలికి వదిలి ఆరాటం కోసం అన్నట్లు ఎడమ భుజం మీదుగా వ్రేలాడనిచ్చింది– కుడి చెంప సంధ్యాకాంతుల్లో మెరుస్తోంది– సన్నని గొలుసు– ఎద మీద ఎగురుతూ– తన అదృష్టాన్ని అటు ఇటు తాకుతూ స్పష్టం చేస్తోంది– గోరంచు జరీచీర ఆ శరీరానికి అందంతో పాటు హుందాతనాన్ని కూడా తెచ్చిపెట్టింది.

కాసేపు చూపులు తిప్పుకోలేకపోయాడు.

"పిలిచారట..." అంది నీరజ– చుట్టూ

కొలపల్లి ఈశ్వరరావు

చూసి కుర్చీ లేకపోవటంతో కిటికీలో కూర్చుంటూ!

"ఆ..." అంటూ అప్పుడే ఈ లోకంలోకి వచ్చినట్లు– "అవును– కాలేజీ అమ్మాయిల మనస్తత్వం మీద నవల రాస్తున్నాను... మీరు నాకు సహకరించాలి..." అన్నాడు మణి గుటకలు మింగుతూ.

"అలాగే... తప్పకుండా...

"జస్ట్– మీ అభిప్రాయాలు చెప్పండి చాలు– మీ క్లాస్‌మేట్స్ ఏం మాట్లాడుకుంటారు? మగవాడు వంటరిగా కనిపిస్తే



అల్లరి చేస్తారా? ఏడిపిస్తారా? ఏ విధంగా ప్రవర్తించాలనిపిస్తుంది మీకు? టీజింగ్ మెంటాలిటీ ఎక్కువగా వుంటుందా? ఇలాంటివన్నీ మీరు స్పష్టంగా చెప్పగలిగితే నాకు ఎంతో సహాయం చేసినవారవుతారు. నేను నవలని త్వరగా ఫినిష్ చేసుకోగలుగుతాను..." మాటల కోసం ఆగాడు మణి మధ్య మధ్యలో దొంగచూపులు చూడటం మాన లేదు.

సన్నగా నవ్వింది నీరజ– "నాకు అలా మొదలు పెట్టి చెప్పటం చేతకాదు కానీండి– మీకేంకావాల్నో అడిగి నా దగ్గర్నుండి తీసుకోండి..."

మణిలో ఆ డైలాగు టెన్షన్‌ని పెంచింది. నీరజ తన మనసులోని కోరికను మర్మ-

## ఈ వారం శృంగార కథ

గర్వంగా చెపుతోంది– తనక్కావలసింది తీసుకోమంటోంది అంటే– అదే కదా– ఆడపిల్ల కదా సిగ్గుపడుతోంది– మాటల్తో మభ్యపెట్టి ఈ అందాన్ని...

"మీరు ప్రశ్నలు వెయ్యండి. నేను జవాబులు చెపుతాను. వాటిలో నుండి మీరు కోరుకున్న సమాచారాన్ని అందుకోవచ్చు" అంటూ అంతవరకూ నడుము దగ్గరగా దోపుకుని వున్న దువ్వెన్ను చేతిలోకి తీసుకుని దువ్వుకోసాగింది నీరజ చాలా మామూలుగా!

మణి చూపులు చమక్కుమన్నాయ్.

ఒక్క క్షణం ఫ్లాష్‌లా వెలిగాయ్– దువ్వెన తీసుకుంటున్నపుడు తొలగిన పైట– బొడ్డుని– ఏ ఆచ్ఛాదనా లేక మెరుస్తున్న పొట్టని జాకెట్టు క్రిందనున్న సన్నని పట్టీని చూపించింది.

మణి తట్టుకోలేకపోయాడు. టేబుల్ మీదనున్న కాగితాన్ని సర్రున చింపి ఉండచుట్టి కిటికీలో నుండి పారవేయటానికి అన్నట్లు నీరజకు దగ్గరగా వచ్చి తన

ఎడమకాలితో నీరజ కుడి కాలి తొడని స్పృశించాడు. హాయిగా అనిపించింది.

నీరజ తల దువ్వుకుంటూనే గమనించింది. "స్కౌండ్రల్" అనుకుంది పళ్ల బిగువున–

నీరజ ఊరుకోవటంతో మరింత ఉత్సాహం వచ్చింది మణికి.

"ఇంటర్వ్యూ ప్రారంభిస్తారా..." అంది నీరజ కాస్తా వెనక్కు జరుగుతూ–

"ఊఁ– మీరు ఏ ప్రశ్ననూ కొట్టిపారెయ్యకూడదు– నేనడిగే ప్రతి ప్రశ్నా మన నవలకి వుపయోగపడుతుందని– మీరు గమనించాలి" అన్నాడు ముందరి కాళ్ళకు బంధం వేస్తూ–

"ఓ.కె. అలాగే" అంది నీరజ గమ్మత్తుగా!

"మధ్యలో ఈ ప్రశ్నకు నేను జవాబు చెప్పలేను బాబూ! అని అనకూడదు– ఎందుకంటే మీకు మించి నాకు తెలిసిన కాలేజీ అమ్మాయిలు ఎవరూ లేరు. అదీగాక నేను బాగా స్టడీ చేసి కానీ– రాయకూడదనుకుంటున్న నవల కేవలం మీ మీదనే ఆధారపడి వుంది..." అంటూ చటుక్కున లేచి నీరజ రెండు చేతులు గబుక్కున అందుకున్నాడు అభ్యర్థిస్తున్న అర్థం స్ఫురించేలా.

"అలాగే అలాగే– ప్రతి ప్రశ్నకూ జవాబు చెపుతానన్నాగా... నేను మాటంటే మాటే.... మీరు నిశ్చింతగా అడగండి..." అంది నీరజ ఏ భావం కనబడనీకుండా– దువ్వెన్ను పళ్ల మధ్య పెట్టుకుని జడ అల్లుకుంటూ!

"ముందుగా మీ పేర్లు?"

"పసుపులేటి నీరజ..." అని ఒక్క క్షణం ఆగి– "నేను మీరు అడిగిన ప్రశ్నకు మాత్రమే జవాబు చెపుతాను– ఎక్స్ట్రా ఏం చెప్పను. కాబట్టి మీరు అవసరమైన ప్రశ్నలు అడగండి..." అంది వత్తుగా వున్న జడని నాలుగైదు సార్లు వత్తుతూ!

"వెరీగుడ్– మీరేం చదువుతున్నారు?"

"డిగ్రీ ఫైనలియర్..."

"ఏ కాలేజీలో?"

"బి.హెచ్.డి. ఉమెన్స్ కాలేజీలో..."

"మీకెంతమంది ఆడ ఫ్రెండ్సున్నారు?"

"ఆరుగురు..."

"పేర్లు?"

"రజని, రంజని, వందిత, సుప్రజ, సుశ్వేత, శ్యామల..."



## లావు తగ్గించుకుంటున్న రీనా

ఇటీవల రీనారాయ్ మళ్ళీ సినీ ఇండస్ట్రీలోకి ప్రవేశించింది. తన ముదుసలి అందాలను మెరుగు పరుచుకోడానికి ప్రతిరోజు వుదయం 5 గంటలకు కార్టర్ రోడ్‌లో పరుగు దీస్తుంది. 'జిందల్ పార్మ్ హౌస్'లో తన లావును తగ్గించుకోడానికి వెళుతుంది.

ఇన్ని జిమ్మిక్కులు చేసినా రీనారాయ్‌కి మాత్రం అన్నీ తల్లి వేషాలే తప్ప (కన్నె) పిల్ల వేషాలు మాత్రం దొరకడం లేవు.

"మీరంతా కల్సి సిన్మాలకు వెళ్తుంటూరా?"

"వెళ్తాం!"

"సహజంగా ఎటువంటి సిన్మాలకెళ్తుంటూరు?"

"ఇంగ్లీష్..."

"సెక్సువా?"

"కాదు... క్రైం... హారర్..."

"ఒకవేళ మీరెళ్లిన సిన్మాల్లో క్రైం కాకుండా సెక్స్ కూడా వుంటే?"

"చూస్తాం..."

"ఏ విధంగా రిసీవ్ చేసుకుంటూరు?"

ఒక్క క్షణం ఆగింది నీరజ.

"ఇఫ్‌యూ డోన్ట్‌మైండ్... నేను బాగా స్టడీ చేసి..." మణి మాటలు పూర్తి కాకముందే అందుకుంది నీరజ.

"యాంగ్జయిటీగా చూస్తాం..."

"మళ్లీ మళ్లీ ఆ సీను వస్తే బాగుండనుకుంటారా?"

"తప్పకుండా..."

"ఒకవేళ అలాంటి సీను నిజజీవితంలో చూడాల్సివస్తే?"

"సారీ– రాలేదు..."

"ఐ మీన్ వస్తే– అంటే మీరు శ్యామల వాళ్లింటికెళ్లారనుకోండి. శ్యామల అన్న, వదిన నగ్నంగా బెడ్‌రూంలో వున్నారనుకోండి... మీరు కిటికీగుండా అనుకోకుండా చూశారనుకోండి... అలాగే వుండిపోతారా? వెనక్కు తిరిగి వచ్చేస్తారా?"

"అరనిముషం నిల్చుంటాను" ఫ్రాంక్‌గా చెప్పింది నీరజ.

నీరజ ఒక్క క్షణం గట్టిగా ఊపిరి పీల్చి వదిలింది.

"మీ స్నేహితురాళ్ల బ్రా సైజులు అందరివి ఒక్కటేనా? మీది ఎక్కువనుకుంటాను..." మణి చూపులు నీరజ ఎదమీద అతుక్కుపోయాయ్.

నీరజ కంగారు పడలేదు– పైట సర్దుకోలేదు.

"అవును– మూడు ఇంచులు ఎక్కువ!"

"మీరు నగ్నంగా ఎప్పుడైనా అద్దం ముందు నిల్చున్నారా?"

"ఆ..."

"అప్పుడేమనిపించింది? నావంటి మగవాడు ఆ సమయంలో మిమ్మల్ని చూడాలని, గట్టిగా వాటేసుకోవాలని..." నలిబిలి చేసెయ్యాలనీ....

"అనిపించింది..."

"మీరెప్పుడైనా మీ శరీరాన్ని తడిమి చూసుకున్నారా?"

"చూసుకున్నాను..."

"ఏమనిపించింది?"

"ఇంత అందగత్తెనా– ఇన్ని వంపు సొంపులా... అని..."

"మీకు బాయ్ ఫ్రెండ్సున్నారా?"

"లేరు..."

"అబద్ధం– నేను బాయ్ ఫ్రెండునేగా..."

"అవును– వప్పుకుంటూను..."

"నేను నిరోధ్ ప్యాకెట్‌తో ప్రత్యక్షమై.. రమ్మంటే?"

"పెళ్లికి ముందు వద్దంటూను..."

"ఒక్కసారి... అంటే?"

"ఊహూ– అంటూను!"

"ఆ అనుభవం రుచి చూడాలని లేదా అంటే?"

"సంశయంగా చూస్తాను."

"అదే అదనుగా తీసుకుని నేను ముందడుగువేస్తే?"

"నేను వెనక్కు జరుగుతాను."

"తలుపులు బిగించి నిన్ను బెడ్ మీద పడేస్తే?"

"గింజుకుంటాను..."

"చీర, జాకెట్టు లాగేసి బ్రా, ప్యాంటీతో నిన్ను మిగిలిస్తే?"

"అప్పటికీ గింజుకుంటాను..."

"అది కూడా తీసేసి నగ్నంగా మారిస్తే?"

"బెడ్ మీది దుప్పటి లాక్కుంటాను..."

"నేనూ నగ్నంగా తయారై నిన్ను కవ్విస్తే?"

అప్పటికే మణి కుర్చీలో నుండి పైకి లేచి, నీరజకి అడుగు దూరంలోకి వచ్చి... కాంక్ష నిండిన చూపుల్తో తినేసేలా చూస్తున్నాడు– చెయ్యి చాపితే నీరజ భుజాలు అందుతాయ్!

నీరజ మణి వైపు నిస్సంకోచంగా చూసింది.

అతని భావం తేటతెల్లమైపోయింది.

"రోగ్... రచయిత కదా మనసు నిర్మలం అనుకున్నాను. ఛీ... వీడికి తగిన బుద్ధి చెప్పాలి..." నీరజ మనసులోనే ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్థిర చిత్తంతో సర్దుకుని కూర్చుంది.

"ఊఁ... ఇద్దరం ప్రస్తుతం నగ్నంగా వున్నాం– నా నగ్న శరీరాన్ని నువ్వు చూస్తున్నావ్... నేనూ దుప్పటి తొలగించి నీలోని మర్మ ప్రదేశాల్ని చూట్టానికి ముందుకు వస్తున్నాను– అప్పుడేం చేస్తావ్?"

మణి మరో రెండు అడుగులు ముందుకు వేసి, నీరజ పైటని మెల్లగా తొలగించాడు.

"మీరు నగ్నంగా నా మీదకు వస్తున్నారు కదా... నేనీ ప్రశ్నకు జవాబు నోటితో చెప్పను..."

"అలాగే... కౌగిలింతలోనే చెప్పు..."

మణి మాటకన్నా స్పీడుగా నీరజ చేతులు కదిలాయ్–

కిటికీ ప్రక్కనే వున్న టేబుల్ లైట్‌ని దొరకబుచ్చుకుని బలంకొద్దీ ఫెడీల్మని– మణి "తొడలమధ్య" కొట్టింది.

అతని ఆర్తనాదం ఆ గదిలో ప్రతిధ్వనించింది.

మణి రెండు చేతులతో "అక్కడ" పట్టుకుని బాధతో విలవిల్లాడుతూ కుప్పకూలిపోయాడు.

"ఇంకెప్పుడూ ఏ ఆడపిల్లనీ నగ్నంగా వుండే ప్రశ్నలు అడక్కు. నీకూ నగ్నంగానే జవాబులు ఈ విధంగా చెపుతారు..." నీరజ రివ్వున తమ ఇంటివైపు అడుగులు వేసింది!

౦౦౧౦

# టైప్ రైటర్‌లో కళాసృష్టి



మనిషికి పట్టుదల, పరిశ్రమ, ప్రతిభ వుండాలేగాని అద్భుతాలు సృష్టించవచ్చు. ఇందుకు ఓ సాధారణ టెలక్స్ ఆపరేటర్ తన టైప్ రైటర్‌లో కళా చిత్రాలను సృష్టించడంను నిదర్శనంగా పేర్కొనవచ్చు.

సామాన్య టెలక్స్ ఆపరేటర్‌యైన ఎం. శాంతకుమార్ తన ప్రతిభతో టైప్‌రైటర్‌పై సాధన సాగించి కళాత్మక చిత్రాలను సృష్టించడంలో నైపుణ్యతను సాధించి కళా హృదయులను ఆకట్టుకోవడమే గాకుండా పలువురి మన్ననలను అందుకున్నారు. ఏ వేరొకరి నుండి శిక్షణగాని, స్ఫూర్తిగాని లేకుండా కేవలం తన స్వయం ప్రతిభతో సుమారు 225కు పైగా వివిధ టైపోగ్రాఫ్ చిత్రాలను ఈయన సృష్టించారు.

తొలుత తన ఆలోచన్లో కలిగిన చిత్ర కల్పనను గుర్తుంచుకొని, అవసరమయితే ఒక తెల్లకాగితంపై పెన్సిల్‌తో మార్కు వేసుకొని సుమారు 6 లేక 7 గంటల సేపు టైప్ రైటర్‌తో ప్రయాసపడుతూ ఈయన ఒక చిత్రాన్ని సృష్టిస్తారు. కాస్త



ఏకాగ్రత తప్పి 'కీ' వత్తడంలో ఒకవేళ హెచ్చు తగ్గులయితే తాను సృష్టించబోయే చిత్రం పాడవుతుంది. అంతేకాక అంత సమయమూ వృథా అవుతుంది.

ఇలా ఆయన ఎంతో ప్రయాసకోర్చి, మాజీ ప్రధాన మంత్రులైన శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ రాజీవ్‌గాంధి, ప్రస్తుత ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు, జ్ఞానపీఠ ప్రశస్తి విజేతయైన కన్నడ కవి కువెంపు, ప్రముఖ రాజకీయ నాయకులైన గోర్బచేవ్, మహాత్మాగాంధి, వాజ్‌పాయ్, బంగారప్ప, ప్రఖ్యాత కన్నడ నటుడు రాజ్‌కుమార్ మొదలగు వారి చిత్రాలనే కాక పలు సహజ ప్రకృతి సౌందర్య



చిత్రాలను కళాత్మకంగా సృష్టించారు.

1983వ సంవత్సరం నుండి ఈయన నిరంతరం మైసూరు దసరా చిత్ర ప్రదర్శనలో పాల్గొంటున్నారు. ఈయన సృష్టించిన 'మనోలిస, గ్రామీణ చెలువె' చిత్రాలు ప్రశస్తులను అందుకున్నాయి.

1987వ సం.లో సోవియట్‌లోను, 1988వ సం.లో అండమాన్‌లోను, 1989వ సం.లో బొంబాయిలోను, 1991వ సంవత్సరం మద్రాసులోను, జరిగిన కళాప్రదర్శనలలో తన టైపోగ్రాఫీ చిత్రాలను ప్రదర్శించి పలువురి ప్రసంశలను అందుకున్నారు.

— కీర్తి.